
ప్రజాశక్తి

మంగళవారం 6 మే 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





జువేరియాకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-నెల్లూరు

పదో తరగతి ఫలితాల్లో రూరల్ నియోజకవర్గ పరిధిలోని నవలాకుల గార్డెన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహమ్మద్ జువేరియా 594 మార్కులతో సత్తా చాటింది. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి, పరీక్షల్లో మంచి ప్రతిభ కనపరిచి అత్యధిక మార్కులు సాధించి జిల్లాలో మూడవ స్థానంలో నిలిచిన జువేరియాను కలెక్టర్ ఓ ఆనంద్ తన ఛాంబర్లో అభినందించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని వారు సూచించారు. సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన తండ్రి మొహమ్మద్ అబ్దుల్ అజీజ్, తల్లి ఖాజా జమీర్ (విద్యాకమిటీ ఛైర్మన్, జడ్పిపి హై స్కూల్, నవలాకులతోట) ల ఏకైకా కుమార్తె మహమ్మద్ జువేరియా కి జిల్లా కు మూడోవ స్థానం రావడం తల్లిదండ్రుల ఆనందానికి హద్దు అదుపు లేకుండా పోయింది.




జువేరియాను అభినందిస్తున్న కలెక్టర్ ఆనంద్

మున్సిపల్ కార్మికులకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

గడిచిన కోవిడ్ నాటి నుంచి మున్సిపల్ కార్మికులుగా పనిచేయడమే కాకుండా , కరోనా సమయంలో తమ కుటుంబాలను పట్టించు కోకుండా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారికి 60 సంవత్సరాలు నిండాయన్న కారణం చూపిస్తూ విధులకు రావాల్సిన అవసరం లేదంటూ బలవంతంగా ఇళ్లకు పంపివేయడం అన్యాయమని, వారందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని మే 5 నుండి 7 వరకు మూడు రోజులపాటు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 20, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను అర్ధాంతరంగా, ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా ఇళ్లకు పంపించడం దుర్మార్గం. గత ప్రభుత్వం జీఓ ఇచ్చిన రిటైర్మెంట్ చేయలేదు. ప్రస్తుత అధికారంలోని కూటమి ప్రభుత్వం వారికి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, విధులకు హాజరైన వారిని రేపటి నుండి మీరు పనులకు రావద్దు అని చెప్పడం చాలా బాధాకరం. గతంలో ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఈ రకంగా వ్యవహరించలేదు. అర్ధాంతరంగా విధులకు ఆపడం వలన చేసిన అప్పులు కట్టుకోలేక వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారు. విధి నిర్వహణలో ఉండి చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా సక్రమంగా చెల్లించలేదు. వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి, వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధపడతామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సుధాకర్, ఎం. మాల కొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర, రూరల్ అధ్యక్షులు సునీల్, సుజాతమ్మ, ఇంజినీరింగ్ విభాగం రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు, సిహెచ్ నరసింహులు, బ్రహ్మయ్య, భారతి, సివిటియు నాయకులు ఎస్ కె రఫీ, నాగేశ్వర్ రెడ్డి, కె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్

20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు: పంటపాలెం గ్రామంలో మే డే కార్మిక వారోత్సవాలు సందర్భంగా పంటపాలెం గ్రామంలో సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ మే 20వ తేదీ జరిగే సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని, పరిశ్రమల లో వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలని, విద్య వైద్యం పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అనేక డిమాండ్ల తోటి పెద్ద ఎత్తున కార్మిక సంఘాలు సమ్మె నిర్వహించ బోతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న జెండా ఎర్ర జెండా కృష్ణపట్నం పోర్టు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి వారికి హక్కులు సాధించా మన్నారు. పేద ప్రజలకి కష్టజీవులకు ఇబ్బందులు పెడితే ఎర్రజెండా ఎంత దూ రమైన ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు.మే 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పెండింగ్లో ఉన్న మత్స్యకారేతర ప్యాకేజీ బ్యాలెన్స్ ను వెంటనే ఇచ్చేందుకు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాధయ్య, మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు, మహిళలు, గ్రామస్తులు, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికా రులను కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు.కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి, జెడ్‌పి సిఇఓ విద్యారమ, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

పేద మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తా

ప్రజాశక్తి-నెల్లూరు: పేద మహిళలకు చేయూతనిచ్చి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 700 తృప్తి క్యాంటీన్లను ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు.సోమవారం నగరం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ సమీపంలో మెప్మా ఆధ్వర్యంలో మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్ ను మెప్మా ఎండి తేజ్ భరత్ తో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. కాంటీన్ నిర్వహణ పై మహిళా వ్యాపారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని మంత్రి ఆకాక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తృప్తి కాంటీన్ ప్రారంభించడం చాలా తృప్తిగా ఉందన్నారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పంగా మంత్రి చెప్పారు. స్మార్ట్ స్ట్రీట్ ప్రోగ్రాం లో భాగంగా రాష్ట్రం లోనే తొలి తృప్తి కాంటీన్ నెల్లూరు లో ప్రారంభించామని, సారా ప్రాజెక్టు టై అప్ తో నలుగురు మెప్మా మహిళలతో కాంటీన్ ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల మంది మెప్మా మహిళలతో 700 కాంటీన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఒక్కో మహిళా ఎంటర్ ప్రయినర్ నెలకు 30 వేలు సంపాదించేలా చేస్తామని చెప్పారు. ఒక్కొక్క తృప్తి క్యాంటీన్లో నలుగురు మెప్మా మహిళలు ప్రత్యక్షంగా ఉపాధి పొందుతారని, పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. పేద మహిళల జీవన ప్రమాణాలు మెరుగుప రచడం, ప్రభుత్వం తరపున వారికి చేయూతనిచ్చి స్వయం ఉపాధితో పారిశ్రామిక వేత్తలుగా ఎదగడమే ప్రధాన లక్ష్యంగా అనేక కార్యక్ర మాలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నందన్ , మెప్మా పీడీ రాధమ్మ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జెడ్‌పిటిసి విజేతా రెడ్డి ,మెప్మా మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



తృప్తి క్యాంటీన్ వద్ద మంత్రి నారాయణ

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపిటియఫ్ అధ్వర్యంలో సోమవారం కందుకూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక పాఠశాలలు అనుసంధానించాలని, ప్రాథమికోన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్లు కొనసాగించాలని. ప్రీ హై స్కూల్ కు హెడ్మాస్టర్ ,పీడీ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలలో 45 మందికి ఒక సెక్షన్ దాటినచోట రెండవ సెక్షన్ ఆపై ప్రతి 35 మందికి సెక్షన్లు ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్ లోని 3 శాతం డిఎ లు, 12 పిఆర్‌సి ప్రకటించాలని, 11 వ పిఆర్‌సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలన్నారు. మైనర్ మీడియం స్కూల్స్ కొనసాగించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల ల లో రోల్ తో నిమిత్తం లేకుండా ఇద్దరు టీచర్స్ ఉండే విధంగా చూడాలన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం కందుకూరు ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ఎపిటియఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగిది. కార్యక్రమంలో జోన్ కన్వీనర్ ఎస్‌డి మునీర్ బాషా, కో కన్వీనర్లు జనిగర్ల శ్రీనివాసులు, అరే బోయిన వెంకటేశ్వర్లు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు తలారి సుబ్బారావు, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటస్వామి సన్ ప్రసాద్ రావు, మెహరాజుద్దీన్ ,బాలకోటయ్య, తోట శ్రీనివాసరావు, కమలాకర్, అసదుల్లా ,తిరుమల రావు ,వేణుగోపాలరావు ,రవీంద్ర రెడ్డి ,చంద్రశేఖర్, శ్రీనివాస చారి, చంద్రశేఖర్ పివి రత్నం, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద టీచర్లు

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నెల్లూరు :నెల్లూరు నగరంలో గత శనివారం 42 వ డివిజన్ లోని కోటమిట్టలో మహమ్మద్ సత్తాజ్ ఇంట్లో అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన కుటుంబానికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి రూ.20 వేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. నెల్లూరు సిటీ కాంగ్రెస్ కమిటీ సభ్యుల అధ్వర్యలో, 42వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఇర్ఫాన్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ వలన అగ్నికి ఆహుతైన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుం టుందని, వారి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకులు అల్లావుద్దీన్, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు రెహమాన్, ధనుంజయ్, సేవాదళ్ సుజాత, సర్దార్ షబ్బీర్ సమీర్ చాంద్‌బాషా, ముజాహిద్ పాల్గొన్నారు.

'అనిల్'.. జైలుకెళ్లేందుకు సిద్ధంగా ఉండు


ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :మైనింగ్ అక్రమ దోపిడీలో ప్రమేయం ఉన్న మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ కూడా జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంఎల్‌సి బీద రవిచంద్ర అన్నారు. సోమవారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్రమ మైనింగ్ దోపిడీలో మాజీ మంత్రులు, కాకాణి, అనిల్ తోడు దొంగలని, ఒకరికొకరు అండగా నిలవడంలో ఆశ్చర్యమేమి లేదన్నారు తప్పుచేశారు కాబట్టే కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరారయ్యారన్నారు. తప్పుచేస్తే ఎవరైనా శిక్ష పడాల్సిందేనన్నారు. కాకాణి పై విచారణ, అరెస్ట్ ఉత్తర్వులతో ఉలిక్కిపడిన అనిల్ తానూ మైనింగ్, ఇరిగేషన్ శాఖా అక్రమాలపై విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని ముందే ఎదురుదాడి కి దిగారని ఆరోపించారు. ఎంపి వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి గురించి అనిల్ పదేపదే మాట్లాడుతున్నారని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డికే విపిఆర్ కుటుంబం మైనింగ్ లీజుకు ఇచ్చిన విషయం ఆయన గుర్తుచేశారు. విపిఆర్ కుటుంబం మైనింగ్ వ్యాపారం మొదలు పెట్టిన 10 ఏళ్ల తర్వాత అనిల్ పుట్టారని, చరిత్ర తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎక్కడా లేని విధంగా గోడౌన్ల నిండా జిలెటిన్ స్టిక్స్ నిల్వ చేసిన ఘనత, అక్రమ మైనింగ్ ను ప్రశ్నించారని మాజీ మంత్రి సోమిరెడ్డి పైకి హిజ్రాలను పంపిన నీచ చరిత్ర కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఉద్యమే చేశారన్నారు. అనిల్‌కుమార్ యాదవ్ బెదిరింపులకు ఎవరూ బయపడరన్నారు. మీడియా సమావేశంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ టి. అనురాధ, మహిళా నాయకులు పనబాక ధనలక్ష్మీ, అమృల్లా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీద రవిచంద్ర

డిఎంఅండ్‌హెచ్‌ఒకు సమ్మెనోటీసు అందజేత


ప్రజాశక్తి-నెల్లూరు: ఈ నెల 20వ తేదిన కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశా కార్యకర్తలు సైతం పాల్గొంటున్నారని పేర్కొంటూ ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు సుజాతకు సమ్మెనోటీసు అందజేశారు. సోమవారం నగరం లోని డిఎంహెచ్ఓ ఛాంబర్‌లో కలిసిన ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనంగా రూ.26వేలు అందజేయాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశాలు ఈ దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. డిఎంహెచ్‌ఓకు నోటీసు అందజేసిన వారిలో ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి జిల్లా కోశాధికారి ఎస్ మధుసూధన, కెలక్ష్మి,తదితరులున్నారు.



నోటీసు అందజేస్తున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

అదుపు తప్పి వాహనాలు బోల్తా

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని బడేవారిపాలెం సమీపంలోని 167 జాతీయ రహదారిపై వాహనాలు అదుపుతప్పి బోల్తా కొట్టిన ప్రమాదంలో రూ 3 లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం వేగంగా వస్తున్న వాహనాలు జాతీయ రహదారిపై అదుపుతప్పి పక్కనే పొలాల్లోకి దూసుకెళ్లాయి. కడపకు చెందిన కారు విజయవాడ నుండి కడపకు వెళుతుంది.. మండలంలోని బడేవారిపాలెం రైస్ మిల్లు మలుపు దగ్గరికి వచ్చేసరికి కారు అదుపుతప్పి మలుపు వద్ద బోల్తా కొట్టింది. కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నట్లుగా తెలిసింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా ఉదయం సమయంలో జాతీయ రహదారిపై నూకవారం ఎంపీపీ స్కూలు సమీపంలో జాతీయ రహదారిపై టమోటాల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి జాతీయ రహదారి మార్జిన్ పక్కకు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. లారీలో వెళ్తున్న టమోటా సరుకు నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. టమోటాల లోడు ప్రమాదంపై వలేటివారిపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి

అన్ని రంగాల్లోనూ ప్రధాని మోడీ వైఫల్యం

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రధాని నరేంద్ర మోడీని ప్రజలు మూడుసార్లు అవకాశం ఇచ్చి గెలిపిస్తే అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరి దేవకుమార్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు నగరంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందుత్వ రాజకీయాలను మోడీ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. అమరావతి కి ప్రధాని వచ్చిన లక్ష్యం నెరవేరుతుందన్న నమ్మకం తమకు లేదన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాట... ఎన్నికల తరువాత ఒక మాట ప్రధాని నైజం అన్నారు. కులగణన అంశాన్ని మొట్టమొదట పార్లమెంటులో లేవనెత్తింది కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ దేశం అభివద్ధి సాధ్యమన్నారు.పెహల్ గామ్ ఘటనలో 26 మంది చనిపోయారని ఈ ఘటనకు పాల్పడ్డ తీవ్రవాదులను నేటికీ పట్టుకోలేదని విమర్శించారు ఇది ముమ్మాటికీ కేంద్ర ఇంటలిజెన్స్ వైఫల్యమని దేవకుమార్ రెడ్డి విమర్శించారు. రానున్న కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నాయని వీటిలో లబ్ధి పొందేందుకే పాకిస్తాన్తో యుద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఉడతా వెంకట్రావు, శ్రీనివాసులు రెడ్డి బాల సుధాకర్ , మోహన్ రావు, ఎస్ కె ఫయాజ్, డిసిసి జిల్లా కార్యదర్శి ఫజల్లు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్థలాల నిర్వాసితులకు తాత్కాలికంగా టిడ్కో గృహాల కేటాయింపు

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 5,52 డివిజన్ల పాత చెక్ పోస్టు, బర్మాషెల్ గుంట, రైల్వే కట్ట వీధి ప్రాంతాల్లోని రైల్వే స్థలాల నిర్వాసితులకు టిడ్కో గృహాల్లో తాత్కాలిక వసతిని కల్పించి, వీలైనంత త్వరగా ప్రత్యామ్నాయం కల్పించనున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. రైల్వే శాఖ రైల్వే స్థలాల ఆక్రమణలను తొలగిస్తున్నారన్న సమాచారంతో స్థానిక రైల్వే వీధి రోడ్డు, పాత చెక్ పోస్టు, బర్మా షెల్ గుంట ప్రాంతాలలో సోమవారం పర్యటించి నిర్వాసిత ప్రజలను కమిషనర్ కలుసుకున్నారు. వారందరికీ తప్పనిసరిగా ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. అనంతరం రైల్వే స్థలాల నిర్వాసితులు, ప్రజా ప్రతినిధులు, టిడ్కో, హౌసింగ్ విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత కూడా లబ్ధిదారులు స్వాధీనం చేసుకొని గృహాలను గుర్తించి, మూడు నెలల కాల పరిమితితో ఆఫిడవిట్ ఆధారంగా ఆయా ఇళ్లను కేటాయించనున్నామని తెలిపారు

గాంధీ జయంతి నాటికి స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో పేరుకున్న చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం రూరల్ మండలం అల్లీపురం డంపింగ్ యార్డ్ వద్ద బయోమైనింగ్ రీసైక్లింగ్ యూనిట్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వేగంగా రీసైక్లింగ్ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను నిర్వీర్యం చేసిందని, పదిలక్షల అప్పుతో పాటు 85 లక్షల టన్నుల చెత్త మిగిల్చి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో 6500 టన్నుల చెత్త ప్రతి నిత్యం వస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్లపాక అనురాధ ,మాజీ జెడ్‌పిటిసి విజేతా రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు .



విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులతో కథలు చెప్పించడం, చదివించడం వాటిపై ప్రశ్నలు అడగడం జరిగింది. రోడ్ సైడ్ ఉన్న ఓపెన్ గా ఉన్న ఆహార పదార్థాలు కొనుక్కొని తినడం వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు వస్తాయనే విషయం విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆటలు ఆడించడం, పానీయాలు ఇవ్వడం జరిగింది.

పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ,కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వారిచే ఏర్పడిన స్కిల్ హబ్ సెంటర్‌లో ఇంటర్మీడియట్, డిగ్రీ ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకు మూడు నెలలు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ షేక్ రియాజుద్దీన్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి కొత్త బ్యాచ్‌లు ప్రారంభం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం వీటికి దరఖాస్తు స్వీకరిస్తున్నామని స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఇమ్రాజ్ ఖాన్ తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు.వివరాలకు:-9848050543, 9381455688 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

ప్రజా సమస్యలపై అర్జీలు

ప్రజాశక్తి-కందుకూరు: పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధులు, డయల్ యువర్ కమిషనరు కార్యక్రమం ద్వారా 8 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనరు కె.అనూష తెలిపారు. కార్యక్రమంలో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొ న్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో జరిగే ప్రజా పిర్యాధుల కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనరు కె.అనూష పట్టణ ప్రజలను కోరారు. పురపాలక సంఘ పారిశుధ్య వగైరా సమస్యలు కార్యాలయ నెం: 9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని తెలిపారు.

బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు బర్మాషెల్ గుంటలో పేదల ఇళ్లు తొలగిస్తే ఆందోళన చేస్తామని ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం బాధితులతో కలిసి గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ ఓ. ఆనంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బాధితుల.. పరిస్థితి, ఆందోళనను కలెక్టర్‌కు తెలి యజేసి.. బాధితుల ఇళ్ళ నిర్మాణం పూర్తయ్యే వరకు.. ప్రత్యామ్నాయంగా టిడ్కో ఇళ్లను కేటాయిం చాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందించి.. బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలవనివ్వకుండా.. వారిని టిడ్కో ఇళ్లకు తరలించిన తర్వాతే.. అక్కడ రైల్వే ట్రాక్ విస్తారణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

పార్కులను అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో పార్కులను అభివృద్ధి చేస్తామని, రాష్ట్రంలోని ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం రంగనాయకులపేటలోని తిక్కన పార్కును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్కులో కలియతిరుగుతూ క్రీడాపరికాల వద్ద చిన్నారులతో ఆనందంగా గడిపారు. మంత్రికి ఘనస్వాగతం పలికిన ముస్లిముల రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి సంకల్పం నెరవేరాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన తిక్కన పార్కులో రూ.30 లక్షలతో ప్లే ,జిమ్ ఎక్విప్మెంట్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. 2018లోనే నెల్లూరు నగరంలో 100 పార్కుల అభివద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వం పార్కుల అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో పార్కుల అభివద్ధి పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పిల్లలకి ఆహ్లాదం కోసం పార్కులను ఆధునికీకరిస్తున్నామన్నారు. ప్రారంభించిన పార్కుల్లో పిల్లల కేరింతలు ,సంతోషాన్ని చూస్తే ఆనందంగా ఉందని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని పార్కుల్లో కూడా భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా వుందని, ప్రజలందరూ కాస్త ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్ , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

నిర్దేశించిన సమయంలోపు సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయం లోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 , 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.విభాగాల వారీగా అడ్మినిస్ట్రేషన్ - 4, ఇంజనీరింగ్ -8, హౌసింగ్ -22, రెవెన్యూ - 4, పబ్లిక్ హెల్త్ - 2, టౌన్ ప్లానింగ్ - 13, పెన్షన్ - 1, మొత్తం 54 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ పద్మజ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ ఈ.ఈ శేషగిరి రావు, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్

మాజీ మంత్రి అనిల్‌ను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్‌లను తక్షణమే అరెస్టుచేయమని ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పాత్రికేయులు తో ఆర్ పి ఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు మాట్లాడుతూ.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాజీ మంత్రి అనిల్ కుమార్ లను అదుపులోకి తీసుకుని విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

న్యాయంగా విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని పోలినాయుడు చెరువు గ్రామానికి చెందిన షేక్ రఫీని హత్య చేసిన నిందితులపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని మాజీ ఎంపి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్య చేసిన వ్యక్తుల వెనక తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ముగ్గురు వ్యక్తుల హస్తం ఉన్నట్లు వస్తున్న ఆరోపణలపై పోలీసులు పూర్తి విచారణ చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అరాచకాలు, దాడులు, హత్యలు, జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. రాజకీయాలు ఎన్నికల సమయం వరకే పరిమితమని ఆ సమయంలో చేసే ఆరోపణలు వ్యక్తిగతంగా తీసుకోవద్దని సూచించారు. హత్యకు గురైన రఫీ కుటుంబాన్ని స్థానిక ఎంఎల్ఎ పరామర్శించకపోవడం బాధాకరమన్నారు. డబ్బులకు హత్యలు చేసే ఇటువంటి వారిని ప్రాంతాలకు పంపించి వేయాలని పోలీసులకు సూచించారు. త్వరలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ హత్యకు సంబంధించిన వివరాలు తీసుకెళ్లి బాధితులకు సహాయం అందేలా చేస్తామన్నారు. వీరి చలపతిరావు, పట్టణ అధ్యక్షులు షేక్ షాహుల్, చెర్లో సతీష్ రెడ్డి, షేక్ అల్లా బక్ష, బాల శంకర్ రెడ్డి, యానాద రెడ్డి, బిట్రగుంట ప్రమీలమ్మ, కౌన్సిలర్లు, నాయకులు, పాల్గొన్నారు.

పొలాలకు దారి చూపించండి..

ప్రజాశక్తి-కందుకూరు : గుడ్లూరు మండలం, పూరేటిపల్లి గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు వీల్లేకుండా దారి మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ పొలాలకు దారి చూపించండి అంటూ గురువారం వెంకటేశ్వర్లు అనే రైతు సిపిఐ ఆధ్వర్యంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ కు సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదికలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, పూరేటిపల్లి రైతులున్నారు.

ప్రతిభకు ప్రశంసలు



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు శివ శంకరయ్య దారువు చిత్రకళను ఉమ్మడి తెలుగు రాష్ట్ర మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రముఖ సినీ నటులు బాబుమోహన్ నెల్లూరులోని ఓ వసతి భవనంలో తిలకించి అభినందనలు తెలియజేశారు. తాను గతంలో ఎప్పుడూ ఇలాంటి దారువు చిత్రకళను చూడలేదని, ఇందులో దారువు ఎక్కడ ప్రారంభించారో, అక్కడే అంతమయ్యే విధంగా చేయడం అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఈ సందర్భంగా శివ శంకరయ్య, బాబుమోహన్ వారి కుమారుడు దివంగత పవన్ కుమార్ దారువు చిత్రాలను ఎంతో చక్కగా తయారుచేసి వారికి అందించారు. కార్యక్రమంలో పవన్ కుమార్, చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని బాలుపల్లి గుంతపాలెం ముస్లిం కాలనీలో ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ గౌస్‌బాషా టిడిపి సభ్యత్వ కార్డులను మండలాధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రారంభించిన టిడిపి సభ్యత్వం అంటే ఓ గౌరవమన్నారు. రూ.100 సభ్యత్వం తీసుకొని పార్టీ సభ్యులు ఎవరైనా మరణిస్తే పార్టీ సంక్షేమ విభాగం ద్వారా కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం, వస్తుందన్నారు. పార్టీ ఎంపవర్‌మెంట్ ద్వారా వైద్యులు శిక్షణ ఇస్తుందన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-కావలి : స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర "బీట్ ది హీట్" కార్యక్రమంలో భాగంగా కావలి ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌ల ఆదేశాల మేరకు కావలి మున్సిపల్ సిబ్బంది, పట్టణంలోని ఫైర్ సిబ్బందికి, 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందికి (ట్రాఫిక్ పోలీస్) వారికి వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియపరిచి ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎమ్.డి. ఫిరోజ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి అండగా 'సంయుక్త'



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని సంతోషపేట తోటకు చెందిన సాయి ప్రియ కావలిలో ఓ కాలేజీలో ఎంసిఎ చదువుతుంది. గత ప్రభుత్వం వీరికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం కారణంగా చదువు పూర్తి అయినా కూడా కాలేజీలో కట్టాల్సిన లక్ష రూపాయల ఫీజును చెల్లించలేక తన ఎంసిఎ, ఇంటర్, పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ కాలేజీలోనే ఉండిపోయాయి. సాయిప్రియ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడం జరిగింది. తల్లి బట్టలు కుట్టి ఎంసిఎ వరకు చదివించింది. గత కొంతకాలంగా సాయిప్రియ తల్లి అనారోగ్య కారణంగా మంచానికి పరిమితం కావటంతో ఫీజు కట్టి సర్టిఫికెట్లు తెచ్చుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో సంయుక్త సేవాసంస్థ ద్వారా ఆమె కట్టాల్సిన ఫీజును కట్టి సర్టిఫికెట్స్‌ను తీసుకొచ్చి సోమవారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులు మాట్లాడుతూ సాయిప్రియ గురించి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తెలియజేసిన వెంటనే స్పందించిన సహాయం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్ర నాయుడు, డాక్టర్ బి.సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ బి వెంకటేశ్వర బాబు - డాక్టర్ బి రాధ దంపతులకు, ఎంచంద్రశేఖర్, గంగిసెట్టి లిఖిత, నేలపాటి వెంకట రమేష్, లంకపల్లి శ్రీనివాస రావు, గంధం ప్రసన్నాంజనేయులు, ఆళహరి రామకృష్ణ, కె శ్రీనివాస రావు -లలిత దంపతులకు, ఎంఎస్ఎ ప్రసాద రావు, పోలిశెట్టి శ్రీనివాసులు, గుప్తదాసు, యమ్ క్రిష్ణ కిశోర్, శాంతివర్ధన్, విశాలాక్షి సంయుక్త సేవాసంస్థ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. తాను కూడా తన తండ్రి పేరుతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్‌ను, పెద్ద మొత్తంలో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసిన వేలూరు జయచంద్ర నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. లక్ష రూపాయలు కట్టాల్సిన ఫీజును రూ.40 వేలు కట్టి సర్టిఫికెట్ తీసుకొని వెళ్లే విధంగా మాట్లాడిన చంద్రశేఖర్‌ని కొనియాడారు. సంస్థ సభ్యులు పి ఐ జాఫర్ ఖాన్, ఎం వి ఎస్ ప్రసాద రావు, షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ సాయిప్రియ మంచి ఉద్యోగం సంపాదించి తన కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

వృద్ధాశ్రమంలో సందర్శన

ప్రజాశక్తి-కావలి : కావలిలోని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సోమవారం వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఇలవేల ఆవధాన్లు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దామా మధుసూదన్ రావు, ఏలూరు పాడులో ప్రారంభించిన "మధు వృద్ధాశ్రమం"ను సందర్శించి అక్కడి పరిస్థితులు, ఆశ్రమం నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ ఎంవి ప్రసాద్ రావు, మిత్రసేవ సంస్థ దాయపాటి దిలీప్ కుమార్, సంయుక్త సేవా సంస్థ గంగ పట్నం సురేంద్ర, హెల్ప్‌సేవా సంస్థ సయ్యద్ ఘని బాషా, జాగో సంస్థ సయ్యద్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి బిట్రగుంట : గ్రీవెన్స్ డే సందర్భంగా బోగోలు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండలంలోని సమస్యలను పరిష్కరించేందుకు త్వరితగతిన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ సురేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని రైతు సమస్యలపై మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు రైతులతో తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట అభివృద్ధి కమిటీ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్షుడు బర్నాడ్ ఆధ్వర్యంలో వార్కర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు రైల్వే ఉన్నత అధికారుల సహకారంతో వార్కర్ అసోసియేషన్ క్రీడా మైదానంలో సోమవారం అభివృద్ధి కార్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట వార్కర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు మాట్లాడారు. ఎండాకాలం సెలవుల సందర్భంగా పిల్లలకు క్రీడా మైదానంలో ఉచిత కరాటే శిక్షణ తరగతులను వార్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటే బ్లాక్ బెల్ట్ రవి గోస్ నిర్వహిస్తున్నారని తెలిపారు. బిట్రగుంట వార్కర్ అసోసియేషన్ సభ్యులు, రైల్వే విశ్రాంత ఉద్యోగులు, పిల్లలు ఉన్నారు.

ఆర్‌డిఒకు ఆహ్వానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మే 18వ తేదీన వాసవి మాత పునఃప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం మే 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం కావలి ఆర్.డి.ఓ. ఎం. సన్నీ వంశీకృష్ణకు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు కందుకూరు వెంకటసత్యనారాయణ, కోశాధికారి నల్లూరు రోశయ్య, సీనియర్ జర్నలిస్ట్ వోలేటి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు అమరా వేదగిరి సుబ్బారాయుడుగుప్త ఆయనకు ఆహ్వానపత్రాన్ని అందజేసి ఆహ్వానించారు.

ప్రజలతో మమేకమవ్వాలి

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో ప్రజలతో మమేకం అయినప్పుడే సమస్యలకు పరిష్కారం అవుతుందని, ఆదిశగా సమిష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న 4, 5, 6 వార్డులను సోమవారం ఆమె వివిధ శాఖల అధికారులతో కలిసి నిశిత పరిశీలన చేపట్టారు. పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా.. ఇంటికే వచ్చి ఇస్తున్నారా.. పారిశుధ్య కార్మికులు ఈ ప్రాంతాలకు ఏ సమయంలో ఎప్పుడెప్పుడు వస్తారు.. సక్రమంగా వారు విధులు నిర్వహిస్తున్నారా.. అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు సక్రమంగా పారిశుధ్య విషయంలో కార్మికులు రావడం లేదని, అప్పుడప్పుడు మంచినీరు కూడా మురికిగా వస్తాయని ఎంఎల్ఎ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈ కాలనీల్లో పలు ప్రాంతాల్లో సైడు కాలువలు, రహదారులు లేక అనేక అవస్థలు పడుతున్నామని ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ తాను వస్తేనే



సమస్యలను తెలుసుకుంటున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

పారిశుధ్య కార్యాక్రమాలు చేపట్టడం అనేది సరికాదని, నిరంతరం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు వారివారి పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించినప్పుడే సార్థకత ఉంటుందన్నారు. ఈ వార్డు పరిధిలోని ప్రతి ఇంటి దగ్గర ఎంఎల్ఎ ఆగి ప్రజలను సమస్యలు ఏమైనా ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ కాలనీల్లో పలు ప్రాంతాల్లో సైడు కాలువలు, రహదారులు లేక అనేక అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె పంచాయతీకి సంబంధించిన అధికారులు, వార్డు సభ్యులతో మాట్లాడుతూ ప్రజలు అడుగుతున్న ఈ సమస్యలకు పరిష్కారం ఏమిటీ.. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ఇటువంటి కాలనీల్లో తరచుగా పర్యటిస్తూ వారు పడుతున్న సమస్యలను మీరు పరిష్కరిస్తే చాలు.. లేకపోతే తన దృష్టికి తీసుకువచ్చినా వాటిని పరిష్కరించేలా తనవంతు చర్యలు తీసుకుంటామన్నారు. మరలా ఒక నెల తర్వాత వస్తానని.. ఈ లోగా ప్రజల నుంచి ఒక్క సమస్య కూడా ఉందని తన దృష్టికి రాకూడదని నాయకులకు గట్టిగా సూచించారు. ఎంఎల్ఎ వస్తేనే పారిశుధ్యం చేయడం అనేది ప్రజల నుంచి ఉత్పన్నం కాకూడదన్నారు. ఎవరికి కేటాయించిన విధులు, బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నిర్మలానందబాబా, ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి. ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి, డిఇ మధుసూదన్‌రెడ్డి, ఎఇ మునిరాజా, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ చైతన్య, ఎపిఎం సుబ్బరాజు, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, ఎంపిపి టి.పార్వతి, సర్పంచ్ వై.విజయ, వేగూరు సర్పంచ్ అమరావతి, తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపి మేకపాటికి సత్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మున్సిపల్ విభాగ ప్రధాన కార్యదర్శి నియమితులైన అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి సోమవారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి మేకపాటిని రాష్ట్రస్థాయి పదవి లభించడంతో ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సత్కరించి పూలబొకేను అందజేశారు. ఈ సందర్భంగా అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ తనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మున్సిపల్ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, వైసిపిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని మాజీ ఎంపి మేకపాటికి తెలిపారు. వైసిపిలో రాష్ట్రస్థాయి పదవి లభించడంపై అల్లారెడ్డి ఆనంద్ రెడ్డిని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఆనంద్ రెడ్డి వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

పాత విద్యావిధానం అమలు చేయాలి

ప్రజాశక్తి - ఉదయగిరి



రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగుపడాలంటే పాత విధానాన్ని అమలు చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారు ఆందోళన చేపట్టారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న అన్ని పాఠశాలలలో మాతృభాష మద్యమాన్ని కొనసాగించాలన్నారు. సిపిఎస్ జిపిఎస్ రద్దుచేసి మెమో నెంబర్ 57 ప్రకారం 2023 డిఎస్‌సి వారికి వెంటనే ఓపిఎస్ అమలు చేయాలన్నారు. తక్షణమే 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలన్నారు. తక్షణమే 12వ పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలన్నారు. ముఖ్యంగా 11వ పిఆర్‌సి బకాయిలతో పాటు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించారన్నారు. గతంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విధానాన్ని కొనసాగించాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే విడతల వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

డిఎస్‌సి ప్రిపరేషన్‌కు సమయం పెంచాలి

ప్రజాశక్తి -కావలి



డి.ఎస్.సి. పరీక్షలకు ప్రేపరేషన్ సమయం పెంచాలని, టెట్ పరీక్షలను 2వ సారి నిర్వహించాలని కోరుతూ, సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్.డి.ఒ. కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఒ. ఎం.సన్నీ వంశీకృష్ణతో సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం తరువాత డి.ఎస్.సి.నోటిఫికేషన్ ఇచ్చారని, ప్రేపరేషన్ కోసం కేవలం 45 రోజులు మాత్రమే ఇచ్చారని, కనీసం 90 రోజులైనా సమయం ఇవ్వాలన్నారు. గత సంవత్సరం ఒక్క సారి మాత్రమే టెట్ నిర్వహించారని, ఈ పరీక్షలో చాలామంది అర్హత సాధించలేదని, అందుకోసం మరోసారి టెట్ నిర్వహించాలని కోరారు. టెట్ వయో పరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల అధ్యక్ష, కార్యదర్శులు పేముల సీతారామయ్య, మారుపూడి రాధాకృష్ణ, నాయకులు ఎస్.మధు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కోవూరు : గృహ నిర్మాణ శాఖకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా లబ్ధిదారుల్లో అవగాహన కల్పించి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని 16 సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

శిక్షణ తరగతులకు దాతల స్పందన

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల్లో సజనాత్మక విలువలు మేధోశక్తి పెంపొందించే దిశగా ఏప్రిల్ 28వ తేదీ నుండి జూన్ 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తుండటంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎల్ఐసి ఏజెంట్ బత్రెడ్డి కృష్ణారెడ్డి హాజరైన 30మంది విద్యార్థులకు గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డికి జిల్లా గ్రంథాలయ సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

కనుపూరు కాలువకు నీరు విడుదల



ప్రజాశక్తి-సంగం : సంగం బ్యారేజీ నుండి కనుపూరు కాలువకు సోమవారం కనుపూరు కాలువ చైర్మన్ మస్తాన్ నాయుడు, డిఇ పాండురంగా రెడ్డి నీటిని విడుదల చేశారు. ముందుగా కనుపూరు కాలువ రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పశువులకు, నారు మడులు వేసేందుకు 100 క్యూసెక్కులు నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. సోమశిల నుండి నీరు విడుదల చేసిన వెంటనే రెండో పంటకు ఐఎబి సమావేశంలో తమ కాలువకు కేటాయించిన నీటిని విడుదల చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కనుపూరు కాలువ ఎఇ వాసు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు కలికి యానాది రెడ్డి

ప్రజాశక్తి-కావలి : రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడు కలికి యానాది రెడ్డి అని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి మాజీ ఎంఎల్ఎ, మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా ఎంఎల్ఎ కూటమి నాయకులతో కలిసి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఉన్న యానాది రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యానాదిరెడ్డి అత్యధిక సార్లు ఎంఎల్ఎగా గెలిచి, మంత్రిగా చేసి, ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. యానాదిరెడ్డి చేసిన సేవలను ఆయన కొనియాడారు. కావలి నుండి మొట్టమొదటిగా మంత్రి అయిన వ్యక్తి యానాదిరెడ్డి అని అన్నారు. అత్యధికసార్లు ఎంఎల్ఎగా పనిచేసి నిరాడంబర జీవితాన్ని అనుభవించి, కల్మోషం లేని వ్యక్తిగా



నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

అవినీతి రహితమైన పాలన అందించిన వ్యక్తి కలికి యానాది రెడ్డి అని అన్నారు. దివంగత గొట్టిపాటి కొండప నాయుడు, కలికి యానాది రెడ్డి కావలి రాజకీయాల్లో ధృవతారలుగా వెలుగొందారన్నారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పొట్లూరి శ్రీనివాసులు, పోతుగంటి శ్రీకాంత్, కలికి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ 30 వ డివిజన్ వైయస్సార్ నగర్ కొత్తూరు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో వైయస్సార్ నగర్ లో తాగునీటి సమస్య పరిష్కరించాలని మరమ్మతులకు గురైన చేతిపంపులను రిపేరు చేయించాలని అదనంగా ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులతో కలిసి నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరం లోని అన్ని ఏరియా నుండి ఇల్లు లేని పేదలను ఎంపిక చేసి ప్రభుత్వ వారు వైయస్సార్ నగర్ కొత్తూరు నందు పక్కా ఇల్లు నిర్మించారు. మౌలిక సదుపాయాలు అసంపూర్తిగా ఉన్నాయి ప్రధానంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది ఈ ప్రాంత ప్రజలు రోజువారి కూలీ పనులు కోసం నెల్లూరు పట్టణంలోని భావన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారు. తాగునీటి కష్టాలు అనుభవిస్తున్నారు. కాబట్టి అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే ఈ ప్రాంతంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు కె పెంచల నరసయ్య, రూరల్ కమిటీ సభ్యులు రఫీ అహ్మద్, నాగేశ్వర్ రెడ్డి, ఎం.సుధాకర్, మాల కొండయ్య శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, శాఖ సభ్యులు హమీద్, స్థానికులు హఫీజ్, మానస, సునీత , అటల్ బి ,కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అందరి ఆమోదంతోనే గ్రామకమిటీలు

ప్రజాశక్తి-దుత్తలూరు

అందరి ఆమోదంతోనే అద్భుతమైన గ్రామ కమిటీలను నియమిస్తున్నామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామ పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ముందుగా గ్రామ సమస్యలు అభివద్ధి ప్రణాళికలో ఎమ్మెల్యే దష్టికి గ్రామస్తులు తీసుకు వచ్చారు. అనంతరం మండల నాయకులు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ టిడిపి గ్రామ కమిటీలు అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. చిన్న చిన్న మనస్పర్ధలు వీడి



ఐక్యమత్యంగా ముందుకు నడవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మండల కన్వీనర్ వెంకటరత్నం, మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబు, సీనియర్ నాయకులు ఉండేలా గురవారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు సుబ్బరాయుడు, చీదర్ల మల్లికార్జున, చేజర్ల భాస్కర్ రెడ్డి, లెక్కల వెంగళరెడ్డి, గ్రామ నాయకులు మహిళలు తదితరులున్నారు.

అభిసాగర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కావలి

కావలి బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి గానూ జరిగిన ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన శాలివాహన యువ న్యాయవాది బెజవాడ అభిసాగర్‌ను వారి స్వగృహంలో సోమవారం శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు బెజవాడ అదిశేషయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు అదిశేషయ్య మాట్లాడుతూ న్యాయవాది బెజవాడ అభిసాగర్ బడుగు బలహీనవర్గాలకు భరోసాగా నిలిచి, సమాజంలో మంచిపేరు తెచ్చు కోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు తుమ్మలపల్లి మధుసూదన్ రావు, మోచర్ల మధు, బెజవాడ రవీంద్ర, మన్నేపల్లి రిషికేష్, మన్నేపల్లి మురళీక్రిష్ణ, ఐన కోట రఘ రామయ్య, బిసి న్యాయవాదులు ఇర్ల వెంకట రమణయ్య, గుంజి నరేష్‌కుమార్ తదితరులున్నారు.

రూరల్‌లో గ్రామ కమిటీలు

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్

కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు వేశారు. సోమవారం చెమిడిదిపాడు గ్రామపంచాయతీ, పాజర్ల, పొట్లూరు, ఏలూరుపాడు, సాలపేట గ్రామపంచాయతీలలో నూతన గ్రామ కమిటీలు వేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఉమ్మినేని సుబ్బారావు, మేకల మాల్యాద్రి, పువ్వాడి వేణుగోపాల్, చిత్తారి మల్లికార్జున, మేకపోతుల రాఘవులు, కావలి ఏసుదాసు, తిరుపతి బుల్లయ్య, చెన్నారెడ్డి మహేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

అమ్మకానికి విద్యార్థుల నోట్ పుస్తకాలు..

- విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం


ప్రజాశక్తి-లింగసముద్రం



అమ్మకానికి అట్టపెటెల్లో పెట్టిన పాఠ్య, నోట్ పుస్తకాలు

తిమ్మారెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్న తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోడల్ స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థుల నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను తిరిగి పాఠశాలలకు ఇవ్వాలని విద్యార్థులకు హుకుం జారీ చేశారు. అలా తిరిగి ఇవ్వని విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరంలో పాఠ్యపుస్తకాలు నిలిపివేస్తామని చెప్పారు. దీంతో భయపడి కొంతమంది విద్యార్థులు తమ వద్ద ఉన్న పుస్తకాలను పాఠశాలలో అందజేస్తున్నారు. విద్యార్థుల నుండి సేకరించిన పుస్తకాలను అమ్మకానికి పెట్టి తద్వారా వచ్చే నగదుతో పాఠశాలలో మైనర్ రిపేర్లు చేయించడం జరుగుతుందని ప్రిన్సిపల్ చెబుతున్నారు. విద్యార్థులను భయపెట్టి పుస్తకాలు తీసుకొని వాటిని అమ్మి పనులు చేయించడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నుండి విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలను మాత్రమే ఇస్తున్నారని, తమ సొంత డబ్బులతో కొనుకున్న నోట్ పుస్తకాలు మీరు తిరిగి ఎలా తీసుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పట్ల కూడా ప్రిన్సిపల్ ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారని గతంలో పలువురు విద్యార్థులు బహిరంగంగానే విమర్శలు చేశారు. స్కూల్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో పుస్తకాలను తిరిగి తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగిందని, ఆ విధంగానే విద్యార్థుల నుండి పుస్తకాలను తీసుకుంటున్నామని ప్రిన్సిపల్ చెబుతున్నారు. విద్యార్థుల నుండి బలవంతంగా పుస్తకాలు తీసుకున్నారని తెలుసుకున్న వెంగళపురం గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు సోమవారం పాఠశాల వద్దకు వెళ్లి ప్రిన్సిపల్ ను నిలదీశారు. దీంతో తమ పిల్లల దగ్గర నుండి తీసుకున్న పుస్తకాలను తిరిగి ప్రిన్సిపల్ వారికి అందజేశారు. ప్రిన్సిపల్ తన వ్యవహార తీరు మార్చుకోకపోతే తమ పిల్లలను వేరే పాఠశాలలో చేర్చుకుంటామని తల్లిదండ్రులు చెబుతున్నారు.

ట్రై సైకిళ్లు అందజేత



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు జిల్లా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చైర్మన్‌గా విపిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఎఎంసి ప్రాంగణంలో ఆదివారం వికలాంగులకు మూడు చక్రాల బ్యాటరీ వాహనాలను ఐదుగురికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, కరటంపాటి సుధాకర్, తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టిడిపి నాయకులు దేవరకొండ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 తేదీ జరిగిన షటిల్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం రాత్రి పట్టణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసినషటిల్ టోర్నమెంట్ విజేతలకు కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్కరిని అభినందించి సెల్ఫీ పాయింట్ వద్ద విజేతలతో ఫొటోలు దిగారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కమిటీ సభ్యులను ఎంఎల్ఎ అభినందించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నాయకులు దేవరకొండ శీను, అలా శీను, తిరువీధి ప్రసాద్, విక్రమ్ రెడ్డి, షటిల్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల కోసం షాపింగ్‌మాల్స్

ప్రజాశక్తి-కావలి



పేదవారికి ఉపాధి కల్పించాలని చిరు వ్యాపారులకు కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు మున్సిపాలిటీ షాపింగ్ మాల్స్ నిర్మించి తక్కువ బాడుగకు ఇస్తున్నామని ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని ఉదయగిరి రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న మున్సిపల్ షాపింగ్‌మాల్స్‌ను ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఉదయగిరి రోడ్లో మొత్తం 360 షాపులు నిర్మిస్తున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. కావలిటౌన్ సుందరంగా ఉంటుందన్నారు. చిరు వ్యాపారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావలి మున్సిపల్ అధికారులు, పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడునని కావలి ఎంపిడిఒ సి.హెచ్. శ్రీదేవి తెలిపారు. కనుక మండల పరిధిలోని అధికారులు, సిబ్బంది, జడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. కో-ఆప్షన్ సభ్యులందరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.